# విశాల భారతి

తెలుగు దిన పత్రిక


epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 19.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,657.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:198

www.vishalabharati.com


## పాకిస్థాన్ కంటే నరకం బెటర్

- నర్కట్ల స్వర్గ్' పుస్తక ఆవిష్కరణలో
- జావెద్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాకిస్థాన్లో ఉండటం కంటే నరకం మేలు అని ప్రముఖ రచయిత జావెద్ అక్తర్ అన్నారు. మనసులో ఉన్నది బహిరంగంగా వ్యక్తపరిచే స్వభావం కారణంగా గొత కొన్నేళ్లుగా ప్రజల నుంచి చాలా వ్యతిరేకతను ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఈ మేరకు శనివారం ముంబయిలో జరిగిన శివసేన ఎంపీ సంజయ్ రౌత్ రాసిన 'నర్కట్ల స్వర్గ్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో జావెద్ అక్తర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శివసేన (ఉద్ధవ్) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపీ ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే సహా అనేక మంది రాజకీయ నాయకులు హాజరయ్యారు. రెండు వైపుల నుంచి ప్రజలు నన్ను దూషిస్తున్నారు. అది ఒక వైపు నుంచి కాదు. నన్ను అభినందిస్తున్న వ్యక్తులు కూడా ఉన్నారని ఒప్పుకోకపోతే నేను చాలా కృతజ్ఞత లేనివాడిని అవుతాను. చాలామంది నన్ను

..మిగతా 2 లో

# చార్మినార్ వద్ద భారీ అగ్నిప్రమాదం

## 17 మంది మృతి

- మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక
- షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం
- అధికారులు ప్రాథమికంగా అంచనా
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- మృతులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల పరిహారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు
- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలి కేటీఆర్

**హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధిలో గుల్జార్ హౌస్ లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో చిక్కుకున్న కొంతమందిని వారు రక్షించారు. ప్రమాదం ధాటికి పలువురు స్పృహ కోల్పోయారు.**




**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా, హైదర్గూడ, డీఆర్డీవో ఆసుపత్రులకు తరలించారు. కాగా షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది. ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో రెండేళ్ల బాలుడుతో పాటు ఏడేళ్ల బాలిక కూడా ఉన్నారు. ఒక్కసారిగా ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా విషాదం అలుముకుంది. దట్టంగా పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ప్రహ్లాద్ (70), మున్నీ (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), పంకజ్ (36), శీతల్ (35), వర్ష (35), రజిని (32), అభిషేక్ (31), హమే (7), ప్రియాన్స్ (4), ఇద్దు (4), రిషబ్ (4), ఆరుషి (3), అనుయాన్ (3), ఇరాజ్ (2), ప్రీతమ్ (ఏడాదిన్నర)

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

గుల్జార్హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. అగ్నిప్రమాదంలో

..మిగతా 2 లో



## ఫైర్ ఇంజిన్ సమయానికి రాలేదు

- పరికరాలు కూడా సరిగ్గా లేవు
- అందుకే ప్రమాద తీవ్రత పెరిగింది
- సకాలంలో స్పందిస్తే ప్రాణ నష్టం జరిగేది కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- గుల్జార్ హౌస్ ఫైర్ యాక్సిడెంట్ పై బీజేపీ దిగ్భ్రాంతి
- కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ఆరా

..మిగతా 2 లో

## దేశానికి హానితలపెడితే వదిలిపెట్టబోం

- పాక్ కు నాగరికత, రాజనీతి లేదు
- అందుకే డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి చేసింది
- ఇది కొత్త భారత్ అని వాళ్లు మరిచారు
- వన్ నేషన్.. వన్ ఎలక్షన్ తో డబ్బు, సమయం ఆదా
- అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



..మిగతా 2 లో



## సిర్పూర్ పేపర్ మిల్లు నుంచి క్లోరిన్ లీకేజీ

- దీని కారణంగా శ్వాసకోశ వ్యాధులు
- కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదుచేశా
- కానీ అధికారులు మిల్లు యాజమాన్యం కుమ్మక్కైంది
- బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రికి లేఖ

..మిగతా 2 లో

## ఆపరేషన్ సింధూర్ పాక్ ముందే చెప్పడం నేరం

- కేంద్రం ప్రభుత్వం ఆ పని చేసింది
- ఫలితంగా భారత వాయుసేన విమానాలు కోల్పోయింది
- ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలి.
- ఇదే విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారు.
- ఎస్ జైశంకర్ వీడియో జత చేస్తూ
- రాహుల్ గాంధీ సంచలన ట్వీట్
- ఖండించిన విదేశాంగ శాఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టిన విషయాన్ని 'ఆపరేషన్ సిందూర్' మొదలుపెట్టడానికి ముందే కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్కు సమాచారం అందించిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఇదే విషయంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఒ) లెఫ్టినెంట్

..మిగతా 2 లో



పార్లమెంట్, న్యాయ వ్యవస్థల కంటే

## రాజ్యాంగమే సర్వోన్నతమైంది

- ఆ వ్యవస్థలన్నీ కలిసి పనిచేయాలి
- సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భారత రాజ్యాంగం పార్లమెంట్, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల కంటే సర్వోన్నతమైనదని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆ వ్యవస్థలన్నీ కలిసి పనిచేయాలని తెలిపారు. ఇటీవల 52వ భారత ప్రధాన

..మిగతా 2 లో

## బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా

- మద్యం అమ్మకాలతో ఖజానా నింపుకుంటారా
- ఎక్సైజ్ ఆదాయంలో తెలంగాణ రైసింగ్
- సంక్షేమ పథకాలను అటకెక్కించిన ప్రభుత్వం
- ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు
- అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**


బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా? మద్యం అమ్మకాలు పెంచి ఖజానా నింపుకుంటారా? అని మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే హరీశ్రావు ధ్వజమెత్తారు. ఎక్సైజ్ ఆదాయంలో తెలంగాణ రైసింగ్.. ఇదేనా మీరు చెప్పిన మార్పు రేవంత్ రెడ్డి? అని హరీశ్రావు నిలదీశారు. పాలన గాలికి వదిలి, సంక్షేమ పథకాలను అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా ఎక్సైజ్ చేస్తున్న డిపార్ట్మెంట్



..మిగతా 2 లో

## మద్యం బాబులకు ప్రభుత్వ షాక్

- మద్యం ధరలు పెంచిన ప్రభుత్వం
- క్వార్టర్ బాటిల్పై రూ. 10 ,
- ఆఫ్ బాటిల్కి రూ. 20,
- ఫుల్ బాటిల్పై రూ. 40 పెంపు
- ఇప్పటికే బీరు ధరలు పెంచిన ప్రభుత్వం
- పెంచిన ధరలతో ఏడాదికి రూ. 2 వేల కోట్లు ఆదాయం



..మిగతా 2 లో



..మిగతా 2 లో

## ఐఎస్ఐ అస్త్రంగా జ్యోతి మల్హోత్రా

- పాక్ కు ఎన్నోసార్లు వెళ్ళింది
- ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆమె పాక్ రాయబార కార్యాలయంలో సంప్రదింపులు
- పోలీసులు దర్యాప్తు కీలక విషయాలు వెలుగులోకి

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం, 19.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ఫైర్ ఇంజిన్ సమయానికి రాలేదు

విశాల భారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని గుల్జర్ హౌస్ అగ్ని ప్రమాద ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా వివరాలపై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆరాతీశారు. కాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంలో 17 మంది మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉండడం దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన స్థలానికి సమయానికి అగ్నిమాపక సిబ్బంది రీచ్ అవ్వలేదని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు స్పందించి ఉంటే ప్రాణ నష్టం జరగకుండా ఉండేదన్నారు. ఫైర్ శాఖ వద్ద సరైన పరికరాలు లేకపోవడంతో ఈ తీవ్రత పెరిగిందని తెలిపారు. కేంద్రం తరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కిషన్ రెడ్డి భరోసా కల్పించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ స్వయంగా స్పందించారని, దిగ్భ్రాంతి వ్యక్తంచేశారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50 వేల ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి.. మరోసారి నగరంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇదిలా ఉండగా ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సైతం ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ ఘటనపై స్పందిస్తూ 17 మంది మృత్యువాత పడడం హృదయాన్ని కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు

# పాకిస్థాన్ కంటే నరకం బెటర్

తరువాయి భాగం:సమర్థిస్తారు, ప్రశంసిస్తారు, ప్రోత్సహిస్తారు. అయితే ఈ వైపు నుంచి తీవ్రవాదులు కూడా నన్ను దూషిస్తారు. ఆ వైపు నుంచి కూడా తిడతారు. ఇది నిజం. అయితే వారిలో ఒక పక్క వారు ఎవరైనా దుషించడం మానేస్తే, ఏం తప్పు చేస్తున్నానో అని నేను ఆందోళన చెందుతాను. ఇది రియాలిటీ. మరోవైపు, ఒకరు నేను 'కాఫిర్' అని, నరకానికి వెళ్తానని అంటున్నారు. మరొకరు నేను జిహాదీనని, పాకిస్థాన్‌కు వెళ్లాలని అంటున్నారు. నాకు నరకం లేదా పాకిస్థాన్ అని ఛాయిస్ ఉంటే నేను నరకానికి వెళ్లడానికి ఇష్టపడతాను" అని జావెద్ అక్తర్ అన్నారు. ఇదిలా ఉండగా, ఈ నెల మొదట్లో పహల్గాం ఉగ్రదాడిని జావెద్ అక్తర్ ఖండించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఓ కార్యక్రమంలో పాల్గొన్న జావెద్ గతంలో ఓ పాకిస్థానీ జర్నలిస్టుకు తాను గట్టిగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. "ఒకసారి లాహోర్‌లో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌కు నేను హాజరయ్యాను. అక్కడ మంచి ప్రశ్నలు అడుగుతారేమోనని ఆశించా. కానీ ఓ పాకిస్థానీ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు గట్టి జవాబిచ్చాను. 'భారతీయులంతా వారిని (పాకిస్థానీయులను) ఉగ్రవాదులుగా భావిస్తున్నారా?' అని అడిగారు. దానికి నేను బదులిస్తూ 'నేను ముంబయి వాసిని. నా సిటీపై ఎన్నోసార్లు దాడులు జరిగాయి. నా నగరం తగలబడటం నేను కళ్లారా చూశా. ఆ దాడులకు కారణం స్వీడన్, ఈజిప్ట్ నుంచి వచ్చిన వారు కాదు. వారంతా పాకిస్థాన్ నుంచి వచ్చినవారే. వారు ఇప్పటికీ పాకిస్థాన్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు' అని చెప్పాను.

# చార్మినార్ వద్ద భారీ అగ్నిప్రమాదం



తరువాయి భాగం

పలువురి మృతి తనను కలచివేసిందని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు.

**ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ ఆరా**

పాతబస్తీలోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై సీఎం ఆరా తీశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామన్నారు. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారుపోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి సరైన వైద్య సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ప్రమాద ఘటనా స్థలాన్ని కేంద్రమంత్రి కిషన్రెడ్డి కూడా సందర్శించారు.

**మృతులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల పరిహారం**

హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధి గుల్జార్హౌస్లో చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం విధితమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రులు పొన్నం ప్రభాకర్తో పాటు దామోదర్ రాజనర్సింహాతో కలిసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రమాదం జరిగినస్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం ఇవ్వనున్నట్లుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మృతుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఘటనా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం అగ్ని ప్రమాద సమాచారం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి ఆయన వివరాలు తెలుసుకున్నారు. అగ్నిమాపక డీజీ నాగిరెడ్డి, సౌత్‌జోన్ డీసీపీ స్నేహా మిశ్రాలతో మాట్లాడి ఘటనపై ఆయన ఆరా తీశారు.

**బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

పాతబస్తీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ విషాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యానని తెలిపారు. ఈ విషాద ఘటన చాలా హృదయవిదారకంగా ఉందని చెప్పారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశానికి హానితలపెడితే వదిలిపెట్టబోం

- **పాక్ కు నాగరికత, రాజనీతి లేదు**
- **అందుకే డ్రోన్లు తో దాడి చేసింది**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశానికి హాని తలపెడితే వదిలిపెట్టబోమని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లో ఆదివారం వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈనేపథ్యంలోకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నేషనల్ కో ఆర్డినేషన్ అనిల్ ఆంథోనీ, స్టేట్ కో ఆర్డినేషన్ మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివరాజ్ సింగ్ చౌహాన్ రావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల ఆయన హాజరవ్వలేకపోయారు. దీంతో వర్చువల్ గా ఈ సదస్సుకు ఆయన హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. భారత్.. ఎవరికీ హాని చేయదని, కానీ భారత్ కు ఎవరైనా హాని చేస్తే వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. పహల్గావ్ లో టెర్రరిస్టులు మతం పేరు అడిగి మరీ చంపారని, వారు ఇంత దుర్మార్గం చేయాల్సింది కాదని పేర్కొన్నారు. వారు భారత ఆడపడుచుల సింధూరం తుడిస్తే.. భారత్.. వారి దేశానికి వెళ్లి.. వారి స్థావరాలు లేకుండా నేలమట్టం చేశారని చెప్పుకొచ్చారు. పాకిస్తాన్ కు నాగరికత, రాజనీతి లేదని విమర్శలు చేశారు. పాకిస్తాన్ డ్రోన్లు, మిసైళ్లతో దాడి చేసిందని, వారు ఇది కొత్త భారత్ అని మర్చిపోయినట్లున్నారని చురకలంటించారు. దేశంలో ఎన్నికల కోసం 365 రోజులు రాజకీయాలు జరుగుతూనే ఉన్నాయని, తద్వారా అభివృద్ధి కుంటుపడుతోందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రతి ప్రతి నాలుగు లేదా ఆరు నెలలకోసారి ఏదో ఎన్నిక జరుగుతోందన్నారు. దీనివల్ల దేశానికి ఎంతో నష్టమని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడూ ఎన్నికల పనే ఉంటే.. అభివృద్ధిపై దృష్టిపెట్టేదెన్నడని ఆయన ప్రశ్నించారు. నిత్యం ఎన్నికల ద్వారా అధికారులు ప్రతి రాష్ట్రం తిరగాల్సి వస్తోందని, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, పోలీసులు, సైనికులు సైతం ఈ ఎన్నికల్లో పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. చివరకు వైద్యులు కూడా ఆసుపత్రి వదిలి ఎన్నికల డ్యూటీ చేస్తారని పేర్కొన్నారు. 19511952 ఎన్నికల్లో ఎలక్షన్ కు రూ.11 వేల కోట్లు ఖర్చు అయ్యిందని, 2019 లోక్ సభ ఎన్నికల్లో రూ.60 వేల కోట్లు ఖర్చయినట్లు ఆయన చెప్పారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో రూ.1.35 లక్షల కోట్లు ఖర్చయినట్లు శివరాజ్ సింగ్ చెప్పారు. ఎన్నిసార్లు ఎలక్షన్లు జరిగితే.. అంత ఖర్చు పెరుగుతుందని ఆయన వివరించారు. అందుకే వన్ నేషన్, వన్ అగ్రికల్చర్, వన్ టీం సంకల్పంగా పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒకే ప్రచార రథంపై ఎంపీ, ఎమ్మెల్యే ప్రచారం చేసుకుంటే ఎంత లబ్ధి జరుగుతుందో ఆలోచించాలని కోరారు. అందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి 5 ఏండ్లకు ఒకేసారి ఎన్నికలు జరగాలని ఆయన స్పష్టంచేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏండ్లు పూర్తిచేసుకున్నా ఇంకా బ్రిటీష్ విధానాల్ని అవలంభిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వర్తమాన రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్ని మార్చుకోవాలని ప్రధాని మోడీ చెబుతుంటారని గుర్తుచేశారు. దానికి అనుగుణంగా మార్చే క్రమంలో వాటికి అడ్డంపడే ప్రయత్నం జరుగుతూ ఉంటుందన్నారు. అందుకే వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పై ప్రజల్లో చైతన్య నింపాలని చూస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకించే రాజకీయ పార్టీలపై మేధావులు, ఒత్తిడి తీసుకురావాలని, ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారాలని కోరారు. దేశంలో సంస్కరణాలు తీసుకురావడం కేవలం మోడీ ప్రభుత్వానికే సాధ్యమని చెప్పుకొచ్చారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ వస్తే ఎంతో లబ్ధి జరుగుతుందని, దీనిపై ప్రజలందరూ ఆలోచించాలని కిషన్ రెడ్డి కోరారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు నుంచి క్లోరిన్ లీకేజీ

- **దీని కారణంగా శ్వాసకోశ వ్యాధులు**
- **కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదుచేశా**
- **కానీ అధికారులు మిల్లు యాజమాన్యం కుమ్మక్కైంది**
- **బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు**
- **రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రికి లేఖ**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం) నుంచి విపరీతమైన కాలుష్యం వెలువడుతోందని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు పేర్కొన్నారు. మిల్లులో క్లోరిన్ గ్యాస్ లీకేజ ఘటన తరచూ జరుగుతోందని, తద్వారా అస్వస్థతకు గురై మరణిస్తున్నారని, దీనిపై విచారణకు ఆదేశించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రికి ఆదివారం ఆయన లేఖరాశారు. పేపర్ మిల్లు నుంచి ప్రతిరోజు వెలువడే కాలుష్యం ద్వారా శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, దీనిపై తాను కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. కానీ సదరు అధికారులు, సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. ఈనెల 15న మిల్లులో క్లోరిన్ గ్యాస్ లీక్ అవ్వడంతో సెక్యూరిటీ గార్డు అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ 16న మరణించారని పేర్కొన్నారు. కాగా ఆ మృతదేహాన్ని రాత్రికి రాత్రే స్వగ్రామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారని, అంత త్వరగా చేయాల్సిన అవసరమేంటనేది ఆలోచన చేయాలని మంత్రిని కోరారు. సెక్యూరిటీ గార్డు మృతితో పాటు క్లోరిన్ లీకేజీ ఘటనలపై విచారణకు ఆదేశించాలని మంత్రి పాల్వాయి హరీశ్ కోరారు.

# బీర్లను, బార్లను నమ్ముకొని పాలన కొనసాగిస్తారా

తరువాయి భాగం

ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ ఒక్కటే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యంపై రాద్ధాంతం చేసిన వాళ్లే, మద్యం ధరలు పెంచి వేల కోట్ల రాబడిని సమకూర్చుకోవాలనుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచి, పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నది. ఒకవైపు మద్యం ధరలు పెంచడం, మరోవైపు విక్రయాలను రెండింతలు చేయాలని అధికారులను ఆదేశించడంలోనే ప్రభుత్వం అంతర్యం స్పష్టమవుతున్నది. ఎన్నికల ముందు సుద్ద పూస మాటలు, అధికారంలోకి రాగానే అడ్డగోలుగా మద్యం ధరల పెంపు అని హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేసి రాష్ట్ర పరపతిని దిగజార్చారు. అనాలోచిత నిర్ణయాలు, దుందుడుకు చర్యల వల్ల రాష్ట్ర ఆర్థిక ప్రగతి రోజు రోజుకి క్షీణిస్తుండగా, ఆ లోటును భర్తీ చేసుకునేందుకు మద్యం ధరలు పెంచడం మీకే చెల్లింది అని ధ్వజమెత్తారు. అభయహస్తం 29వ పేజీలో.. ప్రస్తుత ఎక్సైజ్ విధానాన్ని పునః పరిశీలించి పాలసీలో అవసరమైన సవరణలు చేస్తాం. బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తాం అన్నారు. మద్యం నియంత్రణ విషయంలో మేనిఫెస్టో లో చెప్పిన ఒక్క హామీ అయినా ఇప్పటి వరకు అమలు చేశారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎక్సైజ్ విధానాన్ని పరిశీలించి, సవరణలు చేయడం అంటే ధరలు అడ్డగోలుగా పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ.. ఇష్టారీతిన మద్యం ధరలు పెంచి, తాగుబోతుల ద్వారా ఖజానా నిలుపుకోవాలని చూస్తారా? రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నెంబర్ 1 చేస్తారా? మీరు చెబుతున్న తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా? అని నిలదీశారు. బెల్ట్ షాపులు మూస్తామని హామీ ఇచ్చి, గల్లి గల్లీలో బెల్ట్ షాపు తెరిచి తాగుబోతుల తెలంగాణగా మార్చే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నది. ఒకవైపు ఎక్సైజ్ ద్వారా ప్రజల నుంచి డబ్బును ముక్కు పిండి వసూలు చేస్తూ, మరోవైపు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదు. ఇచ్చేది ఎగబెడుతున్నరు. ఉల్టా ప్రజల నుంచి డబ్బులు లాక్కుంటున్నరు. ఇదేనా మీరు చెప్పిన మార్పు అంటే? ఇంకెన్ని సార్లు మద్యం ధరలు పెంచుతారు? ఇంకెన్ని కోట్లు ప్రజల నుండి దండుకుంటారు? ఇది చాలదన్నట్లు సర్కారు గల్లా పెట్టె ఫుల్లుగా నింపుకోవాటానికి గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటు చేస్తున్నరట. ఇంతకంటే దిగజారుడు, దిక్కుమాలిన పాలన ఎక్కడైనా ఉంటుందా? రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసి, భార్యా పిల్లలను రోడ్ల మీద పడేస్తారా? యువత బతుకులను ఆగం చేస్తారా? అసలు ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నది? అని హరీశ్‌రావు నిలదీశారు.

# మద్యం బాబులకు ప్రభుత్వ షాక్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అసలే వేసవి కాలం. ఎండలు మండిపోతున్నాయి. అలాంటి వేళ..కూల్ కూల్‌గా మందు కొడదామనుకొనే మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. మద్యం ధరలు పెంచుతున్నట్లు దుకాణాలకు ఎక్సైజ్ శాఖ ఆదివారం సర్క్యూలర్ పంపింది. క్వార్టర్ బాటిల్‌పై రూ. 10 పెంచింది. అలాగే ఆఫ్ బాటిల్‌కి రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 40 పెంచింది. ఈ మేరకు జారీ చేసిన సర్క్యూలర్లలో ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.మరోవైపు.. ఇప్పటికే బీరు ధరలు ప్రభుత్వం పెంచింది. అలాగే మద్యం ధరలను సైతం పెంచాలని నిర్ణయించింది. ధరల కమిటీ సూచనలు, మద్యం కంపెనీల అభిప్రాయాలను తీసుకుని నెల క్రితమే ఎక్సైజ్ కమిషనర్ నివేదికను రూపొందించారు. అనంతరం దీనిని ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ పెంచిన మద్యం ధరలతో ఏడాదికి రూ. 2 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చే విధంగా నివేదిక రూపొందించింది. మద్యం సరఫరా కోసం.. లిక్కర్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందం జూన్ 30వ తేదీతో ముగియనుంది. జులై 1వ తేదీ నుంచి కొత్త ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ లోపే మద్యం ధరలు పెంచి.. డిస్టిలరీలు, డిస్టిబ్యూటర్లు, సప్లై కంపెనీతో ఒప్పందాలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే.. ఛీప్ లిక్కర్ల ధరలు తెలంగాణలో అధికంగా ఉంది. ఇంకా ధరలు పెంచితే.. ఛీప్ లిక్కర్ వ్యాపారం కుప్పకూలిపోతుందని .. తర్వాత ఇతర రాష్ట్రాల నుంచి ఎన్డీపీఎల్ మద్యం, ఫేక్ లిక్కర్ అక్రమ రవాణా పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఛీప్ లిక్కర్ ధరలు నియంత్రణలో ఉంచాలని ఎక్సైజ్ కమిషనర్ ప్రభుత్వానికి ఇప్పటికే సూచించినట్లు తెలుస్తోంది. ఇంకోవైపు.. ధరలు పెరగకుండా కర్ణాటక తరహాలో మద్యాన్ని టెట్రా ప్యాకెట్ల ద్వారా విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రతి క్వార్టర్ మీద కనీసం రూ. 15 నుంచి రూ. 20 వరకు తగ్గే అవకాశముందని సమాచారం.అదీకాక రెండు స్లాబ్లలో లిక్కర్ ధరలు పెంచేలా నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి అందింది. అలాగే ఛీప్ లిక్కర్ ధరలు అలాగే ఉంచి మూడు క్యాటగిరీల లిక్కర్‌పై ధరలు పెంచాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. న్యాయపరమైన చిక్కులు లేకుండా ప్రభుత్వం ఈ ధరలు పెంచినట్లు తెలుస్తోంది.

# ఆపరేషన్ సింధూర్ పాక్ ముందే చెప్పడం నేరం

తరువాయి భాగం

జనరల్ రాజీవ్ ఘై ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన విషయాన్ని పాక్కు తెలియజేయడానికి ప్రయత్నించామని తెలిపారు. పాక్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన విషయాన్ని పాకిస్థాన్ డీజీఎంఓకు తెలియజేశాం. ఈ చర్యను పాకిస్థాన్ తిరస్కరించింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన వెంటనే పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసిన విషయాన్ని చెప్పేందుకు ప్రయత్నిస్తాం. పాకిస్థాన్ ఈ విషయాన్ని తీవ్రంగా స్పందించింది." అని డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘై వ్యాఖ్యానించారు. అంతకుముందు పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. "పాక్ పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరం. కేంద్ర ప్రభుత్వం ఇదే పని చేసిందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారు. దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలి." అని రాహుల్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు గుప్పించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు. అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా తెలిపింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరిట వైమానిక దాడులు జరిపింది. టెర్రర్ గ్రూప్స్ లష్కరే తోయిబా, జైషే మహ్మద్ స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో దాదాపు 100 మంది ముష్కరులు హతమయ్యారు. ఆ తర్వాత పాక్ కూడా భారత్పై క్షిపణ దాడులు చేసేందుకు ప్రయత్నించగా, ఇండియన్ ఆర్మీ తిప్పికొట్టింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# ఐఎస్ఐ అస్త్రంగా జ్యోతి మల్హోత్రా

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దాయాది దేశం పాకిస్థాన్ కు గూఢచారిగా వ్యవహరించిందన్న ఆరోపణలపై అరెస్ట్ అయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో హరియాణా పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. విచారణలో కీలక విషయాలు రాబడుతున్నారు. ఆమెను పాకిస్థాన్ ఐఎస్ఐ ఏజెంట్లు తమ అస్త్రంగా మలుచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆమె పాక్ రాయబార కార్యాలయంలో పనిచేసే అధికారితో సంప్రదింపులు జరిపినట్లు నిర్ధరించారు. ఈ మేరకు హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సావర్ పలు విషయాలు తెలిపారు.జ్యోతి మల్హోత్రా సైనిక లేదా రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వారితో పంచుకుందని ప్రస్తుత దశలో చెప్పలేమని ఎస్పీ తెలిపారు. కానీ, పాక్ నిఘా వర్గాలతో (PIO) ఆమె నేరుగా సంప్రదింపులు జరిపారని చెప్పారు. వాళ్లు ఆమెను ఓ అస్త్రంగా చేసుకున్నారని కచ్చితంగా చెప్పగలమని అన్నారు. జ్యోతి ఇతర యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లతో కూడా టచ్‌లో ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. వాళ్లు కూడా పీఐవోలతో సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. అయితే ఇది కూడా ఓ రకమైన యుద్ధమేనని తెలిపారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
19.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని కుంట్ల గూడెం గ్రామంలో 2005 06 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణం లో నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కొన్ని పాత జ్ఞాపకాలను నెమరు వేస్తూ విద్యార్థులను ప్రశంసించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, శ్రీధర్, నాగభూషణం నాగయ్య, విజయలక్ష్మి, నీరజ, విద్యార్థులు మహేష్, గిరిబాబు, గోవర్ధన్, లింగస్వామి,బాల్ రెడ్డి, నరేష్,కాళిదాస్,సదానందం తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలమర్రిలో భక్తి శ్రద్ధలతో
# సుదర్శన నారసింహ హోమం

**సూర్యాపేట,విశాలభారతి:**
మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఆదివారం శ్రీ సుదర్శన నారసింహ సహిత శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి హోమంనీ అర్చకులు ముడంబై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఇష్టకామ్యర్థ సిద్ధి కోసం ఆలయంలో ప్రతి నెల మూడవ ఆదివారం హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తాం అని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో పురాతన ఆలయాలలో ఉత్తర ముఖం కలిగిలిన ఏకైక మహిమాన్విత క్షేత్రం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం అని అన్నారు.భక్తుల ఇతీ బాధల నివారణకు ఇక్కడ పదకొండు ప్రదక్షిణలు చేసి స్వామి వారికి ముడుపు కడతారు అన్నారు. ఆలయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరించలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరి ప్రసాద్, ఛైర్మెన్ గుకంటి రాజబాబు, భక్తులు ముడుంబై సారిక, అంకం భిక్షం, మల్లీశ్వరి, మెరెడ్డి సువర్ణ,గవ్వ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయాలను సాదిస్తూ...

- **అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పేట వాసి.**

**సూర్యాపేట,విశాలభారతి:**
తండ్రి ఆశయాలను సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువకుడు ఆదివారం తన తండ్రి చిత్రపటం ప్రదర్శిస్తూ అమెరికాలో ఆనందం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కవి, రచయిత కీ.శే. యర్కచర్ల వెంకటయ్య కుమారుడు గౌతమ్ మహజన్ అమెరికాలోని చికాగో పట్టణంలో పేరుగాంచిన బ్రాడ్లీ యూనిటర్శిలో గ్రాడ్యుయేషన్ పట్టా పొంది తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాడు. తండ్రి ఆశయ సాధనలో కష్ట



పడి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన గౌతమ్ ను అక్కడి యూనివర్శిటీ ప్రొఫెసర్స్, కుటుంబ సభ్యులతో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# సభ్యత్వ నమోదు విస్తృతంగా చేయాలి

**సూర్యాపేట,విశాలభారతి:**
గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు విస్తృతంగా చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి సత్యం గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బూర రాములు గౌడ్ అధ్యక్షతన సాయి గౌతమి జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలో నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయాలని జిల్లా కమిటీకి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాతి సవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరగాని లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు నామాల గురుమూర్తి, కోశాధికారి అయితబోయిన రాంబాబు, జాయింట్ సెక్రటరీలు రాపర్తి మహేష్ కుమార్,భూపతి నారాయణ, అంతటి వెంకన్న, దొరేపల్లి రమేష్, ఈసీ సభ్యులు కొత్త పుల్లయ్య, బూర సుధాకర్, భూపతి వెంకటయ్య, ఉయ్యాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుల్జార్ అగ్నిప్రమాదం దురదృష్టకరం

- **బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**ఆర్మూర్,విశాలభారతి:**
గుల్జార్ అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు.అగ్నిప్రమాద ఘటనపై జీవన్ రెడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటల్లో 17 మంది మరణించడం, పలువురు గాయపడటం బాధాకరమని ఆయన ఒక ప్రకటనలో తన ఆవేదన తెలిపారు.మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ వేసవి కాలంలో రాష్ట్రమంతా, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నా నివారించడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ అలసత్వానికి ఏ పాపం ఎరుగని సామాన్యులు సమిధలవుతున్నారని, ఎంతో మంది క్షతగాత్రులై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వెంటనే అగ్నిమాపక శాఖ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి కోరారు.



# రఘుపాల్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- **లంగ్ క్యాన్సర్ తో బాధపడుతు మృతి**
- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు**

**సూర్యాపేట,విశాలభారతి:**
సిపిఎం హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రఘు పాల్ గారి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావులు అన్నారు. లంగ్ క్యాన్సర్ తో బాధపడుతున్న రఘు పాల్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందండం జరిగింది. కామ్రేడ్ రఘుపాల్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యాలయంలో పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుపాల్ చిన్నతనం నుండి



తండ్రి అనుభవించిన అజ్ఞాత జీవితంలోనే గడిపాడని అన్నారు. కామ్రేడ్ సుందరయ్య లీలమ్మ ఆదర్శ దంపతుల చేతుల్లో బాల్యం గడిపి పోరాట బాట పట్టాడని గుర్తు చేశారు. ఉన్నత విద్యావంతుడైన రఘుపాల్ తండ్రి విప్లవోద్యమంలో చేదోడుగా వాదోడుగా ఉన్నారని తెలిపారు. వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ గా ఉద్యోగ అవకాశం వచ్చినా విప్లవోద్యమంలో జీవించాలనే తలంపుతో ఉద్యోగాన్ని వదులుకొని విప్లవోద్యంలోకి వచ్చాడన్నారు. కామ్రేడ్ రఘుపాల్ సిపిఎం పార్టీ హైదరాబాదు మహానగర కార్యదర్శిగా పనిచేసి పార్టీని, కార్మిక ఉద్యమాన్ని నిర్మించడానీ అన్నారు. హైదరాబాదు కేంద్రంలో ఉంటూ పార్టీ ఉద్యమాలలో పాల్గొంటూ,తన అనుభవాలను పార్టీ ఉద్యమాలకు జోడిస్తూ చివరి వరకు ఆదర్శ నాయకునిగా నిలిచిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ రఘు పాల్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై లేక పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. తన వృద్ధాప్యంలో కూడా పార్టీ, ప్రజాసంఘాలను నిర్మించే పనిలో ఆల్ ఇండియన్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు. గత నాలుగు మాసాలుగా లంగ్స్ క్యాన్సర్ తో అనారోగ్యంతో ఉన్న రఘు పాల్ మృతి చెందడం భాధాక రమన్నారు. రఘు పాల్ జీవితం కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, ఉద్యమకారులకు ఆదర్శవంతమని తెలిపారు. వారి మృతి సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జయ నరసింహారావు, వీరబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.



## వీలైనంత త్వరగా కాలనీ వాసుల
# సమస్యలు పరిష్కరిస్తాం

- **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని లక్ష్మీ ప్రియ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు లక్ష్మీ ప్రియ కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజ్ మరియు మంచినీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేనందువల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ కాలనీవాసులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని కార్పొరేటర్ కి వివరించడంతో, స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా లక్ష్మీ ప్రియ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ మరియు మంచి నిట్టి పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాలనీ అధ్యక్షులు మధుసూదన్ , కాలనీ సెక్రెటరీ శ్రీధర్ గౌడ్,కాలనీ సభ్యులు మధుకర్ రెడ్డి , తాతారావు, శ్రీనివాస్ రెడ్డి, అచ్చి రెడ్డి ,మురళి, కాలనీవాసులు రవీందర్ సెటు, జలంధర్ రెడ్డి, కోటేశ్వరరావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా,విశాలభారతి:**
నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలు రాజిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరా కాలనీ నూతన
# కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు

- **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని వెంకటేశ్వరా కాలనీ నూతనగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని వారి నివాసం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, అదే విధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి , సంక్షేమ సంఘం సభ్యులు విజయ్ భాస్కర్ , రవి , సుధాకర్, చరణ్, వెంకట చారి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్
# మొదటి వార్షికోత్సవం వేడుకలు

- **ఇంఫాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు**

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
ఇంఫాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా తేదీ 17 నుండి 18 వరకు ఎఫ్ టి సి సి ఐ బిల్డింగ్ లక్డి కపుల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, ఇందులో ఇంఫాక్ట్ క్లబ్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఇతర ప్రముఖ స్పీకర్లైన యండమూరి వీరేంద్రనాద్, డాక్టర్ బి వి పట్టాభిరామ్, సుధీర్ సన్రా తో పాటు సినీ యాక్టర్ ప్రదీప్ మోటివేషన్ కార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంపాక్ట్ క్లబ్ ను ఇంటర్నేషనల్ సాయికి తీసుకువెళ్లి ఇప్పుడు పదివేల నెంబర్లతో ఉన్నటువంటి సంఘాన్ని గత సంవత్సరంతో పోలిస్తే వచ్చే సంవత్సరం వరకు లక్ష నెంబర్లతో దీనిని గ్రామ గ్రామానికి విస్తరింప చేయాలని అన్నారు,ఇందులో భాగంగా 2025 26 గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని నేషనల్ ప్రెసిడెంట్ గా కె మాధవి, వైఫ్ ప్రెసిడెంట్ వీరేంద్రనాథ్, బ్రదర్ షరీఫ్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రస్తుత నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, సెక్రటరీ రామచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్స్ శ్యామ్ రాథోడ్, సుదీర్ బంధం రావూరి, నూనె సుదర్శన్, ఆదినారాయణ రెడ్డి, రీజినల్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్ పేరామాండ్ల, రాం కమల్, గంప ఆదిత్య భారత్ తో పాటు మోటివేషన్ స్పీకర్ చిల్లంశెట్టి గణేష్, నర్సింగ్, వెంకటేష్ ప్రసాద్ తో పాటు నాలుగు వందల మంది కమిటీ మెంబెర్లు పాల్గొనడం జరిగింది



# ప్రతిభకు తలొగ్గిన పేదరికం

- ఓయూ నుంచి పీహెచ్ డీ పట్టా అందుకున్నరవి
- ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

**విశాలభారతి,హైదరాబాద్:**

పేదరికంలో పుట్టిన బిజ్జి రవి.. చిన్ననాటి నుంచే జీవితంలో ఎన్నో కష్టాలను అనుభవించాడు. అయితే ఆయన పేదరికం ముందు పీహెచ్ డీ పట్టా కూడా దాసోహమైంది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆయన డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 'తెలంగాణలో సమగ్ర మత్స్య అభివృద్ధి పథకంమూల్యాంకనం అవగాహన' అనే అంశంపై చేసిన పరిశోధనకు వాణిజ్య శాస్త్ర విభాగం నుంచి ఆదివారం ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు ఒకే సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు డాక్టరేట్ పొందడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు రాగా.. తాను జూనియర్ లెక్చరర్ వృత్తిని ఎంచుకున్నానని, ప్రస్తుతం ప్రభుత్వ కళాశాల కొండపాకలో జూనియర్ లెక్చరర్ గా కామర్స్ విభాగంలో పనిచేస్తున్నట్లు చెప్పారు. తాను విజయపథంలో నడవడానికి కారకులైన తల్లిదండ్రులకు, తన పరిశోధనకు సహకరించిన ఓయూ కామర్స్ విభాగ ప్రొఫెసర్లు, సూపర్‌వైజర్ ఎస్ కవితాదేవికి రవి కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ రిపోర్టర్ పులుగు కరుణాకర్ మృతి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**



ప్రముఖ సీనియర్ రిపోర్టర్ పులుగు కరుణాకర్ (50) అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల షుగర్ తీవ్రమైన స్థాయికి చేరుకోవడంతో ఆయన ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతిన్నాయి. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో ఈ నెల 12వ, తేదీ సాయంత్రం హనుమకొండ నుండి తిరిగి వస్తుండగా బైక్‌పై ప్రయాణిస్తున్న సమయంలో అదుపుతప్పి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే హనుమకొండ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. పులుగు కరుణాకర్ పత్రికా రంగంలో ఓ ప్రత్యేక ముద్ర వేసిన వారు. ఆయన మృతిపై పత్రికా వర్గాల్లో విషాదం నెలకొంది. వారి కుమారుడు లండన్ లో ఉన్న కారణంగా అంత్యక్రియలు సోమవారం నిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## అలరించిన మాతృదేవోభవ నృత్య నాటకం

**విశాలభారతి,హైదరాబాద్:**



మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం జరిగిన కూచిపూడి నృత్య నాటకం 'మాతృదేవోభవ' ఆహుతులను అలరించింది. యుగ యుగాలుగా తల్లిగొప్పదనం వివరిస్తూ చేసిన కూచిపూడి ద్వారా చేసిన నాట్యం హృదయాలను హత్తుకుంది. నృత్య కిన్నెర సంస్థ ఆధ్వర్యంలో ఈ నృత్య నాటకం నిర్వహించారు. కాగా వాసవి చౌదరి.., సీతాదేవిగా, వకుళ మాతగా నర్తించారు. ఈ నృత్య బృందానికి నాయకత్వం వహించారు. కాగా లవ, కుశులుగా బేబీ హితైశి, బేబీ నిత్య అలరించారు.





# రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించడంతో పాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేస్తున్నారు. తాజాగా.. జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాల్ భవన్‌లో ఉచిత డెంటల్ క్యాంప్

- నిర్వహించిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్.

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ వేసవి శిక్షణ శిబిరానికి హాజరయ్యే దాదాపు 300 ల మంది బాల బాలికలకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షుడు డాక్టర్ దినేష్ కుమార్, సెక్రటరీ అరుణ్ కుమార్, డాక్టర్ మహేష్ , డాక్టర్ చందన పాల్గొని దంత పరీక్షలు నిర్వహించి టూత్ బ్రష్,టూత్ పేస్ట్ ను ఉచితంగా అందించారు. అనంతరం డాక్టర్ దినేష్ మాట్లాడుతూ పిల్లలంతా ఉదయం, రాత్రి పడుకునే ముందు బ్రష్ చేయాలని, మూడు నుండి ఆరు నెలల లోపే బ్రష్ ని మారుస్తూ ఉండాలని, ఏదైనా ఆహారం తిన్న వెంటనే నీటితో పుక్కిలించాలని, బ్రష్ చేసేటప్పుడు సర్కులర్ గా దంతాలు తోమాలని, జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం జిల్లా బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్ కి అవగాహన లేక, వీలుపడక,పేదరికం కారణంగా కూడా ఏడాదికి ఒక్కసారి కూడా దంత పరీక్షలు చేయించడం లేదని,అందువల్ల పిల్లల్లో దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వేసవిలో పలు ప్రాంతాల నుండి క్యాంప్ కి విచ్చేసే బాల బాలికలకు బాల్ భవన్ తరుపున దంత పరీక్షలు నిర్వహించి ,దంత సంరక్షణ అవగాహన కల్పిస్తున్నామని, ఇందుకు సహకరించిన ఐడిఎ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమా, అనిల్, సాయి, వీరయ్య, పేరెంట్స్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం కులగణనపూర్తి చేయాలి

- బోడుప్పల్లో 326వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- పారదర్శకత్వంగా,నిష్పక్షపాతంగా కులగన జరగాలి
- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**బోడుప్పల్ , విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 326వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని,యుద్ధ ప్రాతిపదికన కుల గణన ప్రారంభించి నిష్పక్షపాతంగా,పారదర్శకంగా, కులగణన జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే అధిక జనాభా గల బడుగు,బలహీన వర్గాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందుతారని నత్తి మైసయ్య అన్నారు.అదేవిధంగా కుల గనన పూర్తయిన తర్వాత మాత్రమే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,యేసు రాజు,చిల్ల అంజయ్య,సగ్గు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# పేటలో కలశ స్థాపన

- ప్రారంభమైన హనుమజ్జయంతి వేడుకలు.

**సూర్యాపేట,విశాలభారతి:**

జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం కలశ స్థాపనతో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, ధరూరి శ్రీధరా చార్యులు శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకలు పురస్కరించుకొని మొదటి రోజు కలశ స్థాపన, అఖండ దీపారాధన, పుణ్యాహవాచనం, కంకణా ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 19 సోమవారం సుందరహోమం, 108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, అర్చనలు, వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం లక్ష నాగవల్లి దళార్చన(తమలపాకులతో) ఈనెల 22 గురువారం హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం,నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, అర్చకులు దరూరి పవన్ కుమార చార్యులు, దరురి కార్తీకా చార్యులు, దరురి శ్రీనాథచార్యులు, భక్తులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ

**సూర్యాపేట,విశాలభారతి:**



వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం వ్యవస్థాపక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వడ్డెర కులస్తులను కేవలం ఓటర్ల గానే చూస్తున్నారని తమకు కూడా చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు.విద్యా ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్టీ కుల జాబితాలో ఉన్న తమను బిసిఏ లో చేర్చారని చెప్పారు.అన్ని రంగాలలో వెనుకబడిన తమను తిరిగి ఎస్టి కుల జాబితాలో చేర్చాలని కోరారు.ఎంతో కష్టజీవులమైన తమకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఆధునిక యంత్రాల రాకతో తమ జీవన స్థితిగతులపై ప్రభావం పడిందని అన్నారు. గుట్టలు, క్వారీలలో పని చేసే వడ్డెర కులస్తులు ఏదైనా ప్రమాదానికి గురైతే ఉచిత వైద్యం అందించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. వడ్డెర కులస్తులందరూ ఏకమై తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రూపని రాజా, ఉపాధ్యక్షులు ఓర్సు రాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓర్సు అంజయ్య, వడ్డెర సేవాసమితి జాతీయ అధ్యక్షులు చల్లా పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండారు బ్రహ్మయ్య, రాష్ట్ర కమిటీ సలహాదారు ఆలకుంట్ల ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి గోగుల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి గోపి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు వరికుప్పల నవీన్, ఉపాధ్యక్షులు కొడదల గోపి, నాయకులు కొడదల మధు, తమ్మిశెట్టి రాజేష్,కుంచం విజయ్ కుమార్, కొడదల రాజు, గొలుసుల మహేష్, కుంచం ఉప్పలయ్య, రూపని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates



## సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా

రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన `జాట్`, `కేసరి చాప్టర్ 2` చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే.. `నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ. అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం` అంది.



## మహేష్, అల్లు అర్జున్ ని టార్గెట్

మెగా డాటర్ నిహారిక తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ముందు యూట్యూబ్ సీరీస్ లో నటిగా మెప్పించి ఆ తర్వాత సినిమాల్లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన నిహారిక కథానాయికగా క్లిక్ అవ్వలేకపోయింది. ఆ తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన నిహారిక ఈసారి నటిగా కాకుండా నిర్మాతగా తన టాలెంట్ చూపిస్తుంది. ఆమె నిర్మించిన తొలి సినిమా కమిటీ కుర్రాళ్లు సూపర్ హిట్ అయ్యింది. నిర్మాతగా తన అభిరుచిని చూపించిన నిహారిక ఇదే క్రమంలో రెండో సినిమాను అనౌన్స్ చేసింది. నిహారిక బ్యానర్ లో సంగీత్ శోభన్ హీరోగా ఒక సినిమా రాబోతుంది. ఆ సినిమాను మహిళా దర్శకురాలు మానస శర్మ డైరెక్ట్ చేస్తున్నారు. ఇక రీసెంట్ గా నిహారిక కమిటీ కుర్రాళ్లు సినిమాకు గాను వర్సటైల్ ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్నారు. ఆ ఈవెంట్ లో నిహారిక స్పీచ్ ఆడియన్స్ ని మెప్పించింది. ఇక ఈ ఈవెంట్ లో భాగంగా జరిగిన ఇంటర్వ్యూలో నిహారిక తన ప్రొడక్షన్ లో మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి వాళ్లతో సినిమాలు చేయాలని ఉందన్న విషయాన్ని వెల్లడించారు. అల్లు అర్జున్ తో లవ్ స్టోరీని.. మహేష్ తో మైథలాజికల్ మూవీ చేస్తానన్న నిహారిక ప్రభాస్ తో ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ సినిమా చేస్తానని అన్నది. ఇక డైరెక్షన్ చేస్తే మాత్రం మొదటి సినిమా రామ్ చరణ్ తో చేస్తానంటుంది అమ్మడు. అంతేకాదు తనకు తానుగా సలహాలు ఇచ్చుకోవాలంటే ఏం చేస్తారన్న ప్రశ్నకు సమాధానంగా ఎక్కువ మేకప్ వేసుకోవద్దని తనలో ఉన్న యాంకర్ కి.. నిన్ను నువ్వు నమ్ముకో అని తనలో ఉన్న నిర్మాతకు, మంచి స్క్రిప్ట్ లు సెలెక్ట్ చేసుకోమని తనలోని నటికి సలహా ఇచ్చుకుంటా అన్నారు నిహారిక. హీరోయిన్ గా పలు ప్రయత్నాలు చేసిన నిహారిక మొదటిసారి ఫెయిల్ అయ్యింది. ఐతే ఈమధ్య మళ్లీ కోలీవుడ్ లో మళ్లీ యాక్టర్ గా ప్రయత్నాలు చేస్తుంది నిహారిక. అక్కడ క్లిక్ అయితే చిన్నగా మళ్లీ తెలుగులో హీరోయిన్ గా సినిమాలు చేయాలని అనుకుంటుంది నిహారిక. మొత్తానికి మెగా డాటర్ గా నిహారిక తన సొంత టాలెంట్ తో నటిగా, నిర్మాతగా, హోస్ట్ గా అందరినీ అలరిస్తున్నారు. సో నిహారిక దృష్టిలో ఏ స్టార్ తో ఎలాంటి సినిమా చేయాలన్న ఐడియా ఐతే ఉంది ఐతే ఆమె కోరినట్టుగా మిగతా స్టార్స్ దొరకరేమో కానీ కాస్త ట్రై చేస్తే మెగా హీరోలు కచ్చితంగా దొరికే ఛాన్స్ ఉంటుంది. మరి మెగా డాటర్ నిహారిక నిర్మాతగా తన ప్రయాణం ఎలా కొనసాగిస్తుంది అన్నది చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.